# ఘనంగా జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం

## ముఖ్యఅతిథిగా గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి

ప్రజాకలం ప్రతినిధి ఎటపాక పిబ్రవరి 9: అల్లూరి సీతారామరాజు జిల్లా, ఎటపాక మండలం పురుషోత్తపట్నం గ్రామపంచాయతీ పరిధిలో గల సెయింట్ ఆన్స్ హై స్కూల్లో విద్యార్థినీ విద్యార్థులకు జాతీయ నులిపురుగుల



నివారణ దినోత్సవ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంనకు ముఖ్య అతిథిగా గుండాల ఎంపిటిసి గొంగడి వెంకటరామిరెడ్డి హాజరయ్యారు. అనంతరం ఈ కార్యక్రమంను ఉద్దేశించి యం పి టీ సీ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుందని తెలిపారు. పిల్లలు మరియు బాలల యొక్క కడుపులో నులిపురుగులు ఉన్నట్లయితే, పోషకాహార లోపం రక్తహీనత వల్ల నీరసంగా ఉంటారు. శారీరక, మానసిక ఎదుగుదల లోపాలను కలిగి ఉంటారు. మన ప్రభుత్వం అంగన్వాడీలకు, పాఠశాలలకు, కళాశాలల్లో, ఉచితంగా ఇవ్వడానికి ఆల్బెండజోల్ 400 మిల్లీగ్రామ్స్ మాత్రలు ద్వారా నులిపురుగుల సంక్రమణను సులభంగా నిర్మూలించుకోవచ్చు అని తెలిపారు. స్కూల్ పిల్లలకు ప్రతిరోజు రెండు పూటలా స్నానం చేసి, చేతులు శుభ్రంగా కడుక్కోవాలని లేకపోతే అపరిశుభ్రత వల్ల ఈ నులిపురుగులు సంక్రమిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి, సెయింట్ ఆన్స్ హై స్కూల్ ప్రిన్సిపాల్ సిస్టర్ దివ్య మెడికల్ సిహెచ్ఓ లక్ష్మి,మరియు మెడికల్ సిబ్బంది, సెయింట్ ఆన్స్ స్కూల్ విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# నేడు పోలీసు శాఖ ఆధ్వర్యంలో - ముత్యపు రాఘవులు కళ్యాణ మండపంలో రక్తదాన శిబిరం ఏర్పాటు



ఎల్లారెడ్డి ఫిబ్రవరి 09 ప్రజా కలం ప్రతినిధి : జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవాల సందర్భంగా పోలీసు శాఖ ఆధ్వర్యంలో శనివారం ఎల్లారెడ్డి పట్టణంలోని ముత్యపు రాఘవులు కళ్యాణ మండపంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు ఎస్సై బొజ్జ మహేష్ తెలిపారు.

అనంతరం రోడ్డు భద్రత నియమాలు గురించి అవగాహన కల్పిస్తామని ఆయన అన్నారు. రక్తదాన శిబిరంలో పాల్గొనే వారు పోలీసు కానిస్టేబుల్ మహేష్ 9989 280630 నెంబర్లు సంప్రదించాలని ఆయన కోరారు.

# పిఆర్టియు ఆధ్వర్యంలో విశ్రాంత ఉపాధ్యాయుడు దుందిగల కృష్ణమూర్తికి ఘన సన్మానం

ఎల్లారెడ్డి ఫిబ్రవరి 09 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి పట్టణానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు దుందిగల కృష్ణమూర్తి ని శుక్రవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని పిఆర్టియు భవన్లో జరిగిన కార్యక్రమంలో పి ఆర్ టి యు ప్రతినిధులు




ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పిఆర్టియు జిల్లా అధ్యక్షుడు దామోదర్ రెడ్డి మాట్లాడుతూ కృష్ణమూర్తి పి ఆర్ టి యు సంఘంలో వివిధ పదవులు పొంది నిస్వార్థంగా సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందించి ఎన్నో సహాయ సహకారాలు అందించారని కొనియాడారు. అలాగే నేటికీ సైతం ఎల్లారెడ్డి పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల భవన్లో ఉదయం నుంచి సాయంత్రం వరకు సమయాన్ని కేటాయించి విశ్రాంత ఉద్యోగుల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ పలు సమస్యలను పరిష్కరిస్తున్నారని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, డీఈవో రాజు, పి ఆర్ టి యు అధ్యక్ష, కార్యదర్శులు, జిల్లా లోని అన్ని మండలాల పిఆర్టియు అధ్యక్షులు పాల్గొన్నారు.

# మహాలక్ష్మి పథకం దరఖాస్తులు విచారణ ప్రక్రియ పకడ్బందీగా జరగాలి -కలెక్టర్ ప్రియాంక అలా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 09

మహాలక్ష్మి పథకం దరఖాస్తులు విచారణ ప్రక్రియ పకడ్బందీగా జరగాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. శుక్రవారం కొత్తగూడెం మున్సిపల్ పరిధిలోని 8వ వార్డులో దరఖాస్తులు విచారణ ప్రక్రియను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ



ప్రజాపాలన కార్యక్రమంలో ప్రజలు అందేచేసిన దరఖాస్తుల్లో గ్యాస్ నంబర్ నమోదులో తప్పిదాలను సవరించేందుకు ప్రభుత్వ ఆదేశాల మేరకు సర్వే బృందాలను నియమించడం జరిగిందని అన్నారు. మహాలక్ష్మి పథకం కింద 500 రూపాయలకే ప్రభుత్వం గ్యాస్ సిలిండర్ అందించనున్న నేపథ్యంలో ప్రజాపాలన దరఖాస్తుల విచారణ జరుగుతున్నట్లు చెప్పారు. దరఖాస్తులు విచారణ, ఆన్లైన్ నమోదు ప్రక్రియను ఆమె పరిశీలించారు. ఈ నెల 10 వరకు విచారణ ప్రక్రియ పూర్తి చేయుటకు ప్రతి గ్రామ పంచాయతీకి 4 టీములు, అలాగే మున్సిపల్ వార్డుకు ఇద్దరిని నియమించి ఆన్లైన్ చేసేందుకు లాగిన్స్ ఇచ్చినట్లు తెలిపారు. విచారణ కు వచ్చే టీములకు ప్రజలు గ్యాస్ ఏజెన్సీ పేరు, వినియోగ దారుని నెంబర్, రేషన్ కార్డు నెంబర్ వంటి వివరాలను నమోదు చేయాలని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ది చేకూర్చలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం తప్పిదాలను సరిచేసేందుకు ప్రత్యేక యాప్ ను రూపొందించినట్లు చెప్పారు. ఈ యాప్ లో లబ్ధిదారుల వివరాలను సరి చేయడం జరుగుతుందని తెలిపారు. ఎంపీడీఓలు, తహశీల్దార్ లు, మున్సిపల్ పరిధిలో మున్సిపల్ కమిషనర్లు పర్యవేక్షణ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ప్రత్యేక అధికారి అర్జున్, మున్సిపల్ కమిషనర్ రఘు, కొత్తగూడెం తహసిల్దార్ పుల్లయ్య, ఈడీఎం విజయసారథి, కౌన్సిలర్ జమలయ్య తదితరులు పాల్గొన్నారు.

# మాత రమాయిని తన మునిమనుమరాలు స్మరించుకుంది





ముంబై:(ప్రజా కలం ప్రతినిధి) ఫిబ్రవరి 09

డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ముని మనుమడైన ఆనంద్ రాజ్ అంబేడ్కర్ సతీమణి మనీషా అంబేడ్కర్ మాత రమాయిని తన పాత ఇంట్లో స్మరించుకుంది. బుధవారం బాబాసాహెబ్ గారి ముంబైలోని తొలి నివాసమైన పరేల్ బి.ఐ.టి చాల్ రూం 50- 51ని మనీషా, ఆమె కుమారుడు అమన్ సందర్శించారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ ప్రేరణ సమితి చే మాత రమాయి 126వ జయంతి నిమిత్తంగా అభివాద సభ జర్పారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తాను "రాజ్ గృహ" నుంచి తొలిసారి ఈ "చాల్ ఇంటి" కి వచ్చానని, ఈ రెండు చిన్న గదులను చుస్తున్నప్పుడు రమాయి - అంబేడ్కర్ తాతల సంసారం కండ్లకు అద్దినట్లు కనిపించాయని, ఇక్కడ రమాయి వంట వండుతున్నట్లు, వేరే గదిలో తాత అంబేడ్కర్ సీరియస్ గా చదువుతున్నట్లు కదలికలు కనిపించాయని బావొద్రేకంగా పేర్కొన్నారు. 1912 నుంచి 1934 అంటే 22 ఏండ్లు ఇదే నివాసంలో ఆ దంపతులు జీవితాన్ని గడ్పిన ఐతిహాసిక స్థలం. ఇక్కడనే రమాయి తన నల్గురి పిల్లల్ని పోగొట్టుకున్న దయనీయ స్థితి, మరోవైపు షాహు మహారాజ్, సాయజి గైక్వాడ్, గౌడనేత సి.కె బోలే, ప్రభోద్కర్ ఠాక్రే లాంటి మహనీయులు సందర్శించిన ఇల్లు. ఇదే చిన్న గది నుంచి ప్రపంచ స్థాయికి అంబేడ్కర్ తాత ఎదిగిన గొప్ప స్పూర్తి స్థలంగా చరిత్రలో నిల్చపోయిందని మనీషా కొనియాడారు. ఈ కార్యక్రమంలో చామార్ నాయకులు విలాస్ గొరెగావ్కర్, ముస్లిం మేధావి ప్రొఫెసర్ అఖిఫ్ దాఫెధార్, మనీషా తండ్రి పాండురంగ్ సాల్వి, సమితి అధ్యక్షులు శంకర్ లోఖండే, కార్యదర్శి సంజయ్ పవార్, ఛాల్ కమిటీ అధ్యక్షులు విలాస్ గైక్వాడ్, జర్నలిస్ట్ మూల్ నివాసి మాలజీ తదితర్లు పాల్గొన్నారు.

# ప్రతిభవంతులైన క్రీడాకారులను జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ప్రోత్సహిస్తుంది

## -డి.వై. ఎస్. ఓ టి. సీతారాం.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 09

ఈనెల 7వ తేదీ నుండి 8 తేదీ వరకు హనుమకొండ జోహార్ లాల్ నెహ్రూ ఇండోర్ స్టేడియంలో జరిగిన అండర్-15 అండర్-20 బాల, బాలికల యువతీ, యువకుల రాష్ట్రస్థాయి రెజ్లింగ్ ఛాంపియన్షిప్ పోటీలలో జిల్లాకు చెందిన 20 మంది బాల, బాలికలు యువతీ యువకుల జట్టు ఈ పోటీలలో పాల్గొన్నారు. రెండు రోజులపాటు జరిగిన ఈ పోటీలలో జిల్లాకు చెందిన క్రీడాకారులు , పలు కేటగిరీలో జరిగిన పోటీలలో జాతీయస్థాయి క్రీడాకారులతో సైతం తలపడి అత్యంత ప్రతిభ కనబరిచి పదిమంది పథకాలు గెలుపొందగా 55 కేజీల బాలికల విభాగంలో గీతాహర్షిని జాతీయస్థాయి క్రీడాకారులతో తలపడి అత్యంత ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకం కైవసం. చేసుకుని ఈనెల 28వ తేదీ నుండి మార్చి 5 తేదీ వరకు పంజాబ్ రాష్ట్రం లో పాటియాలలో జరిగే జాతీయ స్థాయి రెజ్లింగ్ ఛాంపియన్షిప్ పోటీల ఎంపికయ్యారు.

అండర్ -15 బాలికల విభాగం లో పథకాలు గెలుపొందిన క్రీడాకారులు

1) ఆర్. గీతా హర్షిని 55 కేజీలో బంగారు పతకం.
2)ఎం, హర్షిత 55 కేజీ లో వెండి పతకం
3) ఇ .వెన్నెల 57 కేజీలో వెండి పతకం,
4)ఎస్. మహేశ్వరి 50 కేజీల కాంస్య పతకమ,

అండర్ 15 బాలురు విభాగం

1) ఎస్. అజయ్ తేజ58 కేజీల విభాగం వెండి పతకం
అండర్ 2) కే పార్థు 68కేజీ విభాగము వెండి పతకం

అండర్ -20 ఉమెన్స్, విభాగం

1)ఇ.వెన్నెల 57 కేజీ విభాగంలో వెండి పతకం
2) కే. రేణుక 62 కేజీ విభాగము
3) టి .చంద్రకళ.59 కేజీ విభాగంలో వెండి పతకము
4) ఎస్ .మహేశ్వరి 50 కేజీ విభాగము కాంస్య పథకం



%5) టి. చంద్రకళ. 59 కేజీస్ లో వెండి పతకం, గెలుపొందారు. కాగా ఆర్ .గీతా హర్షిని జాతీయ పోటీలకు ఎంపికయ్యారు ఈ క్రీడాకారిని ఫిబ్రవరి నెల 28వ తేదీ నుండి మార్చి 5 తేదీ వరకు పంజాబ్ రాష్ట్రం పాతియాలలో జరిగే జాతీయస్థాయిరెజ్లింగ్ పోటీలలో జిల్లా క్రీడాకారిని పాల్గొంటుంది జిల్లా క్రీడాకారులు గెలుపొందిన సందర్భంగా శుక్రవారం జిల్లా స్పోర్ట్స్ అథారిటీ కార్యాలయంలో డి.వై.యస్ .ఓ టి .సీతారాం ని క్రీడాకారులు మర్యాదపూర్వకంగా కలిశారు.

క్రీడా అధికారి సీతారాం క్రీడాకారులందరినీ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఎంతో ప్రతిభావంతులైన క్రీడాకారులు ఉన్నారని ఈ ప్రతివంతమైన క్రీడాకారులను జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తుందని క్రీడాకారులు జాతీయస్థాయి పోటీలలో సైతం పథకాలు సాధించి జిల్లా ఖ్యాతిని చాటాలని అందుకు జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తుందని సీతారాం తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పి. కాశీ హుస్సేన్, జిల్లా కిక్ బాక్సింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పి. నిహారిక, ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి వెంకటేశ్వర్లు పీ.ఈ.టీ.లు ,పి.డీలు. జీ రవి, శ్వేత సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు

# చెరువుల కబ్జాదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

- కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్
-మూసాపేట్ మైసమ్మ చెరువును పరిశీలించి కబ్జా కు గురవుతున్న తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసిన బండి రమేష్
-స్థానిక అధికారుల తీరుపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు



కూకట్ పల్లి, ఫిబ్రవరి 09, ప్రజా కలం ప్రతినిధి:

కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని చెరువులను పూడ్చివేస్తూ కబ్జాకు ప్రయత్నిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు చెరువులను పరిరక్షించాలని అధికారుల బృందానికి తెలిపిన కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్. మూసాపేట పరిధిలోని మైసమ్మ చెరువును రాత్రికి రాత్రే మట్టి, బండరాళ్లతో పూడ్చివేస్తున్నట్టు సమాచారం తెలుసుకొని శుక్రవారం రెవిన్యూ, ఇరిగేషన్ మరియు జిహెచ్ఎంసి అధికారులతో కలిసి పరిశీలించారు. సుమారు నాలుగు ఎకరాల చెరువు స్థలంలో మట్టిని నింపి పూడ్చినట్లు గుర్తించారు. భారీ ఎత్తున చెరువు కబ్జాకు గురవుతున్న నేపథ్యంలో అయన అధికారులు తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక అధికారులకు తెలియకుండా వందల సంఖ్యలో టిప్పర్ల ద్వారా మట్టి, బండరాలను ఎలా నింపుతారని ప్రశ్నించారు. స్థానిక అధికారుల తీరుపై ఆయా శాఖల ఉన్నతాధికారులకు ఫోన్ చేసి ఫిర్యాదు చేశారు. చెరువుల పరిరక్షణకు కఠినంగా వ్యవహరించాలని అధికారులను కోరారు. మైసమ్మ చెరువును కబ్జా చేస్తున్న వారిపై కేసులు నమోదు చేయడంతో పాటు చెరువులో మట్టి , బండరాలను వెంటనే తొలగించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

స్థానిక చెరువుల ఆక్రమణపై రెవిన్యూ, ఇరిగేషన్, జిహెచ్ఎంసి అధికారులు సహకరించక పోతే సమస్యను జిల్లా ఇన్చార్జి మంత్రి మరియు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి తాసిల్దార్ స్వామి, నీటిపారుదల శాఖ ఏ ఈ లక్ష్మి నారాయణ, జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ ఏసిపి మల్లేశ్వర్, కాంగ్రెస్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, తూము వేణు, కృష్ణ రాజ్ పుత్, సంతోష్, మహమ్మద్ నజీరుద్దీన్, రేష్మ, చున్నుపాషా మరియు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులు పరీక్షలు అంటే భయం వీడాలి..

## అప్పుడే సరిగ్గా రాయగలుగుతారు... - ఎల్లారెడ్డి ఎంఈఓ వెంకటేశం

ఎల్లారెడ్డి ఫిబ్రవరి 09 ప్రజాకలం ప్రతినిధి : విద్యార్థులు పరీక్షలు అంటే తమ మనసులో ఉన్న భయాన్ని తొలగించాలని అప్పుడే వాటిపై సరైన దృష్టిని కేంద్రీకరించి పరీక్షలు సక్రమంగా రాయగలుగుతారని ఎల్లారెడ్డి మండల విద్యాధికారి ఏవీఎం వెంకటేశం అన్నారు. శుక్రవారం మండలంలోని మాచాపూర్ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు నిర్వహించిన ప్రేరణ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు పలు సలహాలు, సూచనలు చేయడంతో పాటు పరీక్షలు రాసే విధానం పై అవగాహన కల్పించారు. విద్యార్థులకు పరీక్షల పట్ల ఉన్న భయాన్ని, ఆందోళనను ఏ విధంగా తొలగించాలి, పరీక్షలను ఏ విధంగా రాస్తే మంచి మార్కులు వస్తాయి, ఇతర ఆరోగ్య సమస్యలను ఏ విధంగా పరిష్కరించుకోవాలో పూర్తిగా అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేందర్ రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# పోలీస్ కమిషనర్ ను మార్యాదపూర్వకంగా కలిసిన ఇన్స్పెక్టర్లు

హనుమకొండ ఫిబ్రవరి 9 ప్రజా కలం ప్రతినిధి

వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఉత్తర్వుల మేరకు నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఇన్స్ స్పెక్టర్లు శుక్రవారం వరంగల్ పోలీస్ కమిషనర్ ను కమిషనరేట్ కార్యాలయములో మర్యాదపూర్వకంగా కలుసు కొని పుష్పగుచ్చాలు, పూల మొక్కలను అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఇన్స్ స్పెక్టర్లకు పోలీస్ కమిషనర్ అభినందనలు తెలిపి అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ నిజాయితీ తో విధులు నిర్వహిస్తూ,న్యాయం జరుగుతుందనే భరోసా ను బాధితులకు కల్పిస్తూ,ఫిర్యాదులపై తక్షణమే స్పందిస్తూ విధులు నిర్వహించాలని పోలీస్ కమిషనర్ అధికారులకు తెలిపారు. పోలీస్ కమిషనర్ ను కలిసిన మట్టేవాడ, హనుమకొండ, నర్సంపేట,పరకాల, అత్మకూరు,గీసుగొండ,రఘునాథ్ పల్లి సర్కిల్,నెక్కొండ సర్కిల్, ట్రాఫిక్,వరంగల్ ట్రాఫిక్,టాస్క్ ఫోర్స్ ఇన్స్ స్పెక్టర్లు గోపి,సతీష్, రమణ మూర్తి,అబ్బయ్య, సంతోష్,బాబూలాల్ శ్రీనివాస్,చంద్రమోహన్,శ్రీధర్, కరుణాకర్ వున్నారు.

# ఎరువుల దుకాణాల ఆకస్మిక తనిఖీ

వాజేడు ఫిబ్రవరి 09 ( ప్రజాకలం ప్రతినిధి ) మండల పరిధిలోని ధర్మవరం కేంద్రంలో ఎరువుల దుకాణాలను ములుగు జిల్లా వ్యవసాయ అధికారి k.గౌస్ హైదర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ పాస్ మిషన్ ద్వారా ఎరువుల విక్రయాలు చేయాలని ప్రతి రైతు ఎరువుల కొనుగోలు ఆధార్ కార్డు ద్వారా చేయాలని స్టాక్ రిజిస్టర్లు రెగ్యులర్ గా అప్డేట్ చేయాలని షాపు యజమానులకు సూచించారు.




యూరియాని అధిక ధరలకు విక్రయిస్తే శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వాజేడు మండలంలోని కొన్ని మిరప తోటలను పరిశీలించి ఎక్కువగా తోటలలో కొమ్మ కుళ్ళు తెగులు ఉందని దాని నివారణకు పైరాక్లోస్ట్రోబిన్ ం మేటిరామ్ 600 గ్రాములు ఎకరానికి పిచికారి చేయాలని ఎర్ర నల్లి నివారణకై హెక్సి తియాజాక్ 500 గ్రాములు ఎకరానికి ఉదయం లేదా సాయంత్రం వేళలో పిచికారి చేయాలని రైతులకు సూచించారు. ఆయన వెంట మండల వ్యవసాయ అధికారి నరసింహారావు, జిల్లా టెక్నికల్ వ్యవసాయ అధికారి వాజీద్, ఏ ఈ ఓ లు హరీష్,జాఫర్ ఉన్నారు.

# అన్నదానం మహాదానం

గజ్వేల్:09 ఫిబ్రవరి 2024 ( ప్రజా కలం ప్రతినిధి )

గజ్వేల్ లో శుక్రవారం వాసవి సేవాసమితి ఆధ్వర్యంలో స్థానిక ఇందిరా పార్క్ చౌరస్తా వద్ద ఆర్యవైశ్య సంఘం నాయకుడు లయన్ దొంతుల సత్యనారాయణ



కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అమావాస్య అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆర్యవైశ్య సంఘం నాయకులు నంగునూరి సత్యనారాయణ, గోలి సంతోష్, రావికంటి చంద్రశేఖర్ మాట్లాడుతూ అన్నదానం మహా దానం అని అమావాస్య నాడు అన్నదానం చేస్తే మహా పుణ్యం లభిస్తుందని ఈ రోజు పవిత్రమైన మౌని అమావాస్య రోజు స్థానిక ఆర్యవైశ్య నాయకుడు దొంతుల సత్యనారాయణ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం అన్నదానం నిర్వహించడం అభినందనీయం అని మంచి పవిత్ర కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఆర్యవైశ్య నాయకునికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

# మాఘ అమావాస్య సందర్బంగా శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

ఎల్లారెడ్డి (తాడ్వాయి) ఫిబ్రవరి 09 ప్రజా కలం ప్రతినిధి : మాఘ అమావాస్య సందర్భంగా ఎల్లారెడ్డి నియోజకవర్గ తాడ్వాయి మండలంలోని సంతాయిపేట గ్రామ శివారులో కొలువుదీరిన శ్రీ భీమేశ్వర ఆలయంలో శుక్రవారం ఎమ్మెల్యే



మదన్మోహన్రావు ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాఘ అమావాస్య పర్వ దినాన శ్రీ భీమేశ్వర స్వామిని దర్శించుకోవడం నా అదృష్టం అన్నారు. గత సంవత్సరం భీమేశ్వర స్వామి ని దర్శించుకొని వెళ్లి నేడు శాసనసభ్యులుగా స్వామి దర్శనానికి రావడం చాలా ఆనందంగా ఉంది అన్నారు. ఆలయం సమీపంలో ఉన్న చెక్ డ్యామ్ ఇబ్బంది ఉంది అని తెలుసుకొని తక్షణమే దానిని పరిష్కరించడం జరిగిందన్నారు. ఆలయ అభివృద్ధికి మరింత కృషి చేస్తానన్నారు. దేవాదాయ శాఖ మంత్రి తో మాట్లాడి ఆలయానికి కావాలసిన నిధులు మంజూరు చేపిస్తానన్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే ను శాలువాతో సన్మానించారు. ఆయన వెంట పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు ఉన్నారు.

## ఘనంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల వార్షికోత్సవ వేడుకలు




మెట్ పల్లి, ఫిబ్రవరి 09 (ప్రజాకలం ప్రతినిధి) :ప్రభుత్వ జూనియర్ కళాశాల వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన ఎలక్ట్రిసిటీ అదనపు డివిజన్ అధికారి దురిశెట్టి మనోహరాచారి విద్యతోపాటు చక్కటి క్రమశిక్షణ, వినయ విధేయతలతో పాటు, సమయ పాలన అలవర్చుకున్నప్పుడే జీవితంలో మంచి గుర్తింపు పొందుతామని, పదిమందికి ఆదర్శంగా ఉండాలని అన్నారు. వార్షికోత్సవ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ రావులపల్లి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులు గత సంవత్సరంలో మంచి ఫలితాలు సాధించి, జాతీయ రాష్ట్రస్థాయి పోటీ పరీక్షల్లో ప్రైవేటు కళాశాలకు ధీటుగా మంచి ర్యాంకులు సాధించారని, ఈ సంవత్సరం కూడా విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని, భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని అటు తల్లిదండ్రులకు, ఇటు చదివిన కళాశాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. విద్యార్థిని విద్యార్థులకు అధిక మార్కులు సాధించుటకు ఉపయోగపడు పలు అంశాలను విద్యార్థులకు తెలియజేశారు. డివిజన్ స్థాయిలో పదవ తరగతి విద్యార్థులకు రెండవ సంవత్సరం నిర్వహించిన టాలెంట్ టెస్టులో విజేతలకు బహుమతులతో పాటు జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ మరియు ఎలక్ట్రికల్ అదనపు డివిజన్ అధికారి దురిశెట్టి మనోహర్ చారి ప్రిన్సిపల్ రావులపల్లి వెంకటేశ్వర్లు పలువురు ముఖ్య అతిథులు ప్రధానోపాధ్యాయ ఉపాధ్యాయిని బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## మాజీ ప్రధాని పీవీ నరసింహారావు చిత్రపటానికి పాలాభిషేకం

### - నియోజకవర్గ కన్వీనర్ ముత్తిరెడ్డి కేశవరెడ్డి

ఫిబ్రవరి 9 ప్రజా కలం ప్రతినిధి: (వరంగల్/ వర్ధన్నపేట) వరంగల్ జిల్లా వర్ధన్నపేట పట్టణం భారత ఆర్థిక సంస్కరణలకు ఆద్యుడు ప్రధానిగా సేవలందించిన ఏకైక తెలుగు వాడు శ్రీ పీవీ నరసింహారావు కి కేంద్ర ప్రభుత్వం దేశ అత్యున్నత భారతరత్న పురస్కారాన్ని ప్రకటించినందుకు హర్షిస్తూ పీవీ నరసింహారావు చిత్రపటానికి పాలాభిషేకం చేసిన బిజెపి నియోజకవర్గ కన్వీనర్ ముత్తిరెడ్డి కేశవరెడ్డి మండల అధ్యక్షుడు రాయపురపు కుమారస్వామి, పట్టణ అధ్యక్షుడు చిట్టూరి రాజు, పెద్దురి రాజ్ కుమార్, గిరిప్రసాద్, కర్ర సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు




## పీవీకి భారత రత్న రావడం దేశానికే గర్వకారణం - మున్సిపల్ చైర్మన్ రాజమౌళి

గజ్వేల్:09 ఫిబ్రవరి 2024 ( ప్రజా కలం ప్రతినిధి )

భారత దేశ మాజీ ప్రధాన మంత్రి పీవీ నరసింహారావు కు భారత రత్న రావడం దేశానికి గర్వకారణం అని గజ్వేల్- ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ముద్దుబిడ్డ, తెలుగు తేజం, మన పీవీ నరసింహారావు అపర చాణిక్యుడు, రాజకీయ దురంధరుడు, దేశ ఆర్థిక వ్యవస్థకు జీవం పోసి సంస్కరణలకు మార్గదర్శి, బాహు భాష కోవిదుడు, మన మాజీ ప్రధానమంత్రి పివి నరసింహారావు కి భారత అత్యున్నత పురస్కారం భారతరత్న ప్రకటించినందుకు గజ్వేల్- ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ పాలకవర్గం మరియు పట్టణ ప్రజల తరపున కేంద్ర ప్రభుత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ, హర్షం వ్యక్తం చేశారు.



## అనుమానిత వ్యక్తులు కనిపిస్తే సమాచారం ఇవ్వాలి..

కమ్మర్ పల్లి :(ప్రజా కలం ప్రతినిధి)ఫిబ్రవరి 09

చిన్న పిల్లల వరుస కిడ్నాప్ లు జరుగుతున్నందున దృష్ట్యా గ్రామ ప్రజలందరూ జాగ్రత్తగా ఉండాలని భీంగల్ సీఐ శ్రీనివాస్ గ్రామ ప్రజలను కోరారు. కమ్మర్ పల్లి మండలం నర్సాపూర్ గ్రామంలో ఆయన మాట్లాడుతూ..ఎవరైనా అనుమానిత వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని అన్నారు. ప్రతి గ్రామంలో రక్షణ కొరకై సిసి కెమెరాలు ఏర్పాటు చేయలని ప్రజలకు పోలీస్ శాఖ తరుపున విజ్ఞప్తి చేశారు. అనంతరం గ్రామ పంచాయతీ వద్ద మోటార్లు దొంగలించారని సమాచారం ఇవ్వడంతో ఆయన గ్రామ పంచాయతి వద్దకు వెళ్లి పరిశీలించారు. పంచాయతీ సిబ్బందిని అడిగి వివరాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ కాంగ్రెస్ అధ్యక్షులు పొడెండ్ల సంజీవ్, సర్పంచ్ ప్రభాకర్, గణేష్, చిన్న గంగాధర్, నిఖిల్ యువకులు పాల్గొన్నారు.




## రెండు బైకులు ఢీకొని ఇద్దరికీ గాయాలు

ప్రజాకలం ప్రతినిధి ఫిబ్రవరి 09 రెండు బైకులు ఢీకొని ఇద్దరికీ గాయాలయ్యాయి. ఘటన రేగోడు మండల పరిధిలోని ఆర్ ఇటిక్యాల గ్రామంలో చోటుచేసుకుంది. ఈ సందర్భంగా స్థానిక ఏఎస్ఐ మల్లేశం మాట్లాడుతూ రేగోడు మండల పరిధిలోని ఆర్ ఇటిక్యాల గ్రామ శివారులో శుక్రవారం సాయంత్రం రెండు బైకులు ఎదురుగా ఢీకొని చేవెళ్ల గ్రామానికి చెందిన మల్లేశం ఆర్ ఇటిక్యాల గ్రామానికి దిగంబర్ కు గాయాలు కావడంతో వైద్యం కొరకు 108 లో జోగిపేట ఆసుపత్రికి తరలించినట్టు ప్రమాద స్థలాన్ని పరిశీలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్టు వారు తెలిపారు.



### మోడీ నిరంకు పాలనకు ఫిబ్రవరి 16న

## దేశవ్యాప్త సమ్మెకు మద్దతు ప్రకటించండి

### ఏఐసిటియు జిల్లా అధ్యక్షుడు ఎండి. మాషూక్




ఫిబ్రవరి 09, నర్సంపేట ప్రజాకలం ప్రతినిది ఫిబ్రవరి 16న దేశవ్యాప్త సమ్మెకు ఏఐసిటి యు సంపూర్ణ మద్దతు కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఏ ఐ సి టి యు జిల్లా అధ్యక్షుడు ఎండి.మాషూక్.ఫిబ్రవరి 16న దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు తలపెట్టిన సమ్మె , గ్రామీణ బంద్ కు అఖిల భారత కార్మిక సంఘాల కేంద్రం ( ఏఐసిటియు ) సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని ఆ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షుడు ఎండి.మాషూక్ తెలిపారు .శుక్రవారం రోజున చెన్నారావుపేట మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు .కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కార్మిక , రైతు వర్గాలకు తీరని ద్రోహం చేస్తుందని , కార్మిక చట్టాలను కాలరాస్తూ వారి ప్రయోజనాలను హరిస్తుందని తెలిపారు .ఈ బంద్‌కు కార్మిక వర్గాలు , రైతులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. బిజెపి అనుసరిస్తున్న ప్రజా కార్మిక వ్యతిరేక ,మతోన్మాద విధానాలను ఎండగట్టాలన్నారు . రైతాంగానికి కార్మిక వర్గానికి బిజెపి ప్రభుత్వంతో ఎలాంటి ప్రయోజనం లేదన్నారు .

ఈ సమావేశంలో ఎంసిపిఐ యు జిల్లా కమిటీ సభ్యులు కొత్తకొండ రాజమౌళి ,ఎంసిపిఐ ( యు ) చెన్నారావుపేట మండల కార్యదర్శి జన్ను రమేష్ ,వ్యవసాయ కార్మిక సంఘం సభ్యులు భవాని తదితరులు పాల్గొన్నారు...

## రాష్ట్రస్థాయి పోటీలకు స్కూల్ విద్యార్థుల ఎంపిక

మెట్ పల్లి, ఫిబ్రవరి 09 (ప్రజాకలం ప్రతినిధి) :ఇటీవల జగిత్యాల జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ వారు నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో బాచ్ పన్ పిల్లలు పి ఆశ్రీయ అనే 5 వ తరగతి విద్యార్థి, మారంపల్లి అమర్నాథ్ రెండవ తరగతి విద్యార్థి జిల్లా స్థాయిలో ప్రతిభని కనబరిచి రేపు భద్రాద్రి కొత్తగూడెంలో జరగబోయే తొమ్మిదవ సబ్ జూనియర్ రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటున్నారు. విద్యార్థులకు పాఠశాల ప్రిన్సిపాల్ నాంపల్లి కృష్ణ ప్రసాద్ సన్మానించి తను మాట్లాడుతూ పిల్లలు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని, ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ధర్మకర్తల మండలి కోసం దరఖాస్తుల ఆహ్వానం

పెద్దపల్లి,ఫిబ్రవరి 09:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ పట్టణంలోని శ్రీ శివాలయానికి 20 రోజుల తదుపరి ఐదుగురు సభ్యులతో కూడిన ధర్మకర్తల మండలిని ఏర్పాటు చేసేందుకు వరంగల్ దేవాదాయ,ధర్మాదాయ శాఖ నోటీఫికేషన్ జారీ చేసినట్లు దేవాదాయ,ధర్మాదాయ శాఖ కరీంనగర్ జిల్లా సహాయ కమీషనర్ ఏ.చంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. దేవాలయానికి నోటిఫికేషన్ జారీ చేసినప్పటి తేదీ నుండి 20 రోజుల అనంతరము వంశపారం పర్యం కాని ధర్మకర్తల మండలని నియమించనున్నట్లు తెలిపారు.ఆసక్తి గలవారు ధర్మకర్తగా నియామకము కొరకు సహాయ కమీషనర్, దేవాదాయ ధర్మాదాయ శాఖ,కరీంనగర్ జిల్లా వారికి ధరఖాస్తు చేసుకోవాలని ఆ ప్రకటనలో తెలిపారు.

## వైభవంగా మామిడిపల్లి లో జాతర

సిరిసిల్లల : మాఘ అమావాస్య సందర్భంగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం దత్తత దేవాలయమైన కోనరావు పేట మండలం మామిడిపల్లి శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో జాతర అంగరంగ వైభవంగా జరుగుతుంది. స్వామివారిని వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వేములవాడ దేవస్థానం మామిడిపల్లి శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయాన్ని దత్తత తీసుకున్నప్పటినుండి ఆలయంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని, గ్రామ కమిటీ వారు సైతం అభివృద్ధిలో పాలుపంచు కుంటున్నారని, స్వామివారి ఆశీస్సులు అందరిపై ఉండాలని లోకకల్యాణార్థం నిర్వహిస్తున్న ఇలాంటి వర్షాలు కురవాలని కోరుకున్నానని, రాబోయే రోజుల్లో ఆలయాన్ని మరింత తీర్చిదిద్దామన్నారు.

## ఇసుక అక్రమ రవాణా పై టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడులు





గజ్వేల్ :09 ఫిబ్రవరి 2024 ( ప్రజా కలం ప్రతినిధి )

ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా ప్రజ్ఞాపూర్ గ్రామ శివారు రాజీవ్ రహదారి, గౌరారం గ్రామ శివారు రాజీవ్ రహదారి పక్కన అక్రమంగా డంపు చేసిన ఇసుకను పట్టుకున్న సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు. ఈరోజు మధ్యాహ్నం సమయమున ప్రజ్ఞాపూర్ గ్రామ శివారు రాజీవ్ రహదారి, గౌరారం గ్రామం గ్రామ శివారులో ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక డంపు చేసినారని నమ్మదగిన సమాచారం పై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీస్ అధికారులు సిబ్బంది వెళ్లి ఇసుక దంపులను గుర్తించి గజ్వేల్ పోలీసులకు, గౌరారం పోలీసులకు అప్పగించిన సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు సంబంధిత పోలీసులు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు. ఇసుక దంపు చేసిన నిందితుల వివరాలు గుడికందుల నరేందర్, ప్రజ్ఞాపూర్ గ్రామం, గుడికందుల గణేష్, దాతర్ పల్లి, గజ్వేల్ మండలం.బక్కల యాదగిరి, గ్రామం రాయరం, మండలం కుకునూరుపల్లి. శ్రీరామ్ కృష్ణ, గ్రామం ప్రజ్ఞాపూర్. గోపాల్ కృష్ణ, గ్రామం దాతర్ పల్లి, మండలం గజ్వేల్. మామిండ్ల స్వామి, గ్రామం వర్గల్. ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ అధికారులు మాట్లాడుతూ ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక, పిడిఎస్ రైస్, అక్రమ రవాణా చేసిన మరియు పేకాట, జూదం, గంజాయి ఇతర మత్తు పదార్థాలు విక్రయించిన కలిగి ఉన్న చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నటువంటి సమాచారం ఉంటే వెంటనే డయల్ 100, సిద్దిపేట టాస్క్ ఫోర్స్ ఆఫీసర్స్ 8712667447, 8712667446, నెంబర్లకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు.

## జీవితంపై విరక్తి చెంది వ్యక్తి ఆత్మహత్య

### -పక్షవాతం తో మానసికంగా కలత చెంది ఫ్యాన్ కి ఉరి వేసుకున్న బాలకిషన్

### -కమ్మర్ పల్లి మండల కేంద్రం లో ఘటన

కమ్మర్ పల్లి:(ప్రజా కలం ప్రతినిధి) ఫిబ్రవరి 09

శుక్రవారం రోజు తేదీ.09.02.2024 బాల్కొండ నియోజకవర్గంలోని కమ్మర్ పల్లి మండల కేంద్రానికి చెందిన చిరునాంజి బాలకిషన్ వయస్సు 54 సం,,లు గారికి పక్షవాతం వచ్చి రెండు కాళ్లు ఎడమచేతు పడిపోయినాయి. కొన్ని రోజులు నిజామాబాద్ మనోరమ హాస్పిటల్ లో ట్రీట్మెంట్ తీసుకొని ఇంటికి వచ్చినాడు. స్టాండ్ పట్టుకొని నడుస్తున్నాడు. ఇంకా ఎడమ చేయి మంచిగా కాలేదు. ఇంటి వద్దనే ఉంటూ చెట్ల మందులు కూడా వాడుతున్నాడు.దాంతో నేను ఇక ఏ పని చేయను నా యొక్క ఆరోగ్యం మంచిగా కాదు అని మానసికంగా కృంగిపోయి జీవితంపై విరక్తి చెంది ఇంట్లో ఫ్యానుకు నైలాన్ తాడుతో ఉరివేసుకొని చనిపోయాడని తగు చర్య కొరకు మృతుడి భార్య ధనలక్ష్మి దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చెయ్య నైనాదని కమ్మర్ పల్లి ఎస్సై ఎం.రాజశేఖర్ తెలిపారు.



## జెడ్పి హైస్కూల్ లో ఉచిత రక్త పరీక్షలు

మెట్ పల్లి, ఫిబ్రవరి 09 (ప్రజాకలం ప్రతినిధి) :పట్టణంలోని నూతన జిల్లా పరిషత్ హైస్కూల్ లోని విద్యార్థులకు శుక్రవారం ఉచిత రక్త నిర్ధారణ పరీక్షలు జరిగాయి. ఇట్టి పరీక్షల్ని బాలకృష్ణ ల్యాబ్మొట్రరీ టెక్నీషియన్ రాంపెల్లి బాలరాజు సేవాభావం తో నిర్వహించారు. ఇట్టి పరీక్షల్ని దాదాపు 100 కి పైగా విద్యార్థు లు మరియు ఉపాధ్యాయులు వినియోగించుకున్నారు. అంతే కాకుండా బాలకృష్ణ ల్యాబోరేటరీ యందు చేనేత పద్మ



సమక్య సహాయ సహకారాలతో ప్రతి టెస్ట్ పైన విద్యార్థిని విద్యార్థుకు 20 శాతం రాయితీ కల్పిస్తున్నామని బాలకృష్ణ తెలిపారు. ఉచితంగా బ్లడ్ గ్రూప్ పరీక్షలు నిర్వహించిన రాంపెల్లి బాలరాజుని పాఠశాల ఉపాధ్యాయులు శాలువాతో సన్మానించారు. అనంతరం బాలరాజు మాట్లాడుతూ, తాను చదువుకున్న పాఠశాలకు ఈ విధంగా సేవ చేయడం తనకెంతో సంతృప్తి ని ఇచ్చిందన్నారు.

## వర్ధన్నపేటలో సదరం శిబిరం సక్సెస్

### -135 మంది దివ్యాంగులకు నిర్ధారణ పరీక్షలు

### -డాక్టర్ నరసింహ స్వామి



ఫిబ్రవరి 9 ప్రజాకలం ప్రతినిది:(వర్ధన్నపేట/వర్ధన్నపేట) వరంగల్ జిల్లా వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో దివ్యాంగుల సదరం శిబిరం నిర్వహించినట్లు వర్ధన్నపేట సిహెచ్సి హాస్పిటల్స్ సూపర్డెంట్ డాక్టర్ నరసింహస్వామి తెలిపారు. ఈ సదరం శిబిరానికి వరంగల్ జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన 160 మంది దివ్యాంగులు దరఖాస్తు చేసుకున్నప్పటికీ 135 మంది పాల్గొనగా నిర్ధారణ పరీక్షలు నిర్వహించినారు.

అర్హులైన దివ్యాంగుల అందరికీ జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ కార్యాలయం నుండి సర్టిఫికెట్లను అందజేయనున్నట్లు డి ఆర్ డి ఎ పెన్షన్ విభాగం అధికారులు పేర్కొన్నారు ఈ సదర0 శిబిరంలో వైద్యాధికారులు డాక్టర్లు డాక్టర్ చందు నాయక్ , ఫిజితేరేపిస్ట్ నరసింహారెడ్డి , వేణు . మిస్టరు .డాక్టర్. భరత్ సైకాలజిస్ట్ . వీరయ్య హాస్పటల్ సూపరింటెండెంట్ డా. నరసింహ స్వామి డి.ఆర్.డి.ఏ. సదరం విభాగం అధికారులు కుమార్ , శైలజ కిరణ్ . పాల్గొన్నారని సూపరింటెండెంట్ నరసింహా స్వామి గారు తెలియచేశారు.

## ఘనంగా పిఆర్టియు సంఘ ఆవిర్భావ వేడుకలు



గజ్వేల్:09 ఫిబ్రవరి 2024 (ప్రజా కలం ప్రతినిధి )

గజ్వేల్ లోని సంఘ కార్యాలయంలో పి ఆర్ టి యు సంఘ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గజ్వేల్ మండలశాఖ అధ్యక్షుడు ఊడెం వేమారెడ్డి. ప్రధానకార్యదర్శి తిగుల్ల లింగంగౌడ్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించిన రాష్ట్ర పత్రికా సంపాదక వర్గ సభ్యులు ఊడెం జయపాల్ రెడ్డి మరియు అసోసియేట్ అధ్యక్షులు పి.రామకృష్ణా రెడ్డి, నర్సింహరెడ్డి, శివశంకర్, యం.ఎన్.ఓ.కృష్ణ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు బస్వరాజ్, భాస్కర్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కీ"శే సామల యాదగిరి 1971లో స్థాపించిన పి ఆర్ టి యు సంఘం ఉపాధ్యాయుల సమస్యలను ఎన్నో పరిష్కరించి వారి జీవన ప్రమాణాన్ని మెరుగుపరిచిందని తెలియజేశారు. మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ పిఆర్టియు సంఘం ముందుగానే ఉపాధ్యాయులకి చెప్పి ప్రభుత్వం నుండి ఎన్నో జీవోలను సాధించిపెట్టిందని, ఇకముందు కూడా ఉపాధ్యాయులకు ప్రధాన సమస్యలైనా సిపిఎస్ ను రద్దు పరచడం, బదిలీలు పదోన్నతుల ప్రక్రియను కొనసాగించడం, పెండింగ్ లో ఉన్న బిల్లులను మంజూరు చేయించడం, తెలంగాణ రాష్ట్రంలో రెండవ పిఆర్సి ని సాధించడం, 317 ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని తెలియజేశారు. సంఘ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సీనియర్ ఉపాధ్యాయులను శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట నేతలు కనకరాములు బాల్ చరణ్ శ్రీనివాస్ రావు పోచయ్య సత్యనారాయణ రెడ్డి యాదగిరి జిల్లా నేతలు సిహెచ్ నాగరాజు వెంకటేశ్. మండల నాయకులు భూపతి రెడ్డి, గురుజీ వేణు, నాగారాజు, శోభ సీనియర్ నాయకులు బషీరుద్దీన్, జానకీరాంరెడ్డి, బ్రహ్మ రెడ్డి, రాజు, శ్రీనివాస్, భూపాల్ రెడ్డి, నర్సింహ రెడ్డి, బిల్ల శ్రీనివాస్, జీవన్ రెడ్డి, ప్రతిభరాణి, రిటైర్డ్ ఉపాధ్యాయులు మండల మాజీ ప్రధానకార్యదర్శి నాగేందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## వెల్కమ్ సీడ్స్ వారి కల్యాణి బీన్స్‌పై అవగాహన సదస్సు

గజ్వేల్ నియోజకవర్గం : 09 ఫిబ్రవరి 2024 (ప్రజా కలం ప్రతినిధి )

గజ్వేల్ నియోజకవర్గం లోని ములుగు మండలం బండ నర్సంపల్లి గ్రామంలో శుక్రవారం వెల్కమ్ సీడ్స్ వారి బీన్స్ కళ్యాణి పైన మోకు రాజిరెడ్డి వ్యవసాయ పొలంలో రైతు అవగాహన సదస్సు నిర్వహించారు. వెల్కమ్ క్రాఫ్ సైన్స్ ప్రతినిధి విజయ్ సాగర్ మాట్లాడుతూ, వెల్కమ్ సీడ్స్ బీన్స్ కళ్యాణి 40 నుంచి 45 రోజులలో కోతకు వస్తాయని, సంవత్సరం పొడవున విత్తుకోవచ్చన్నరు. రైతు మోకు రాజిరెడ్డి మాట్లాడుతూ బీన్స్ కల్యాణి తక్కువ కాలంలో కోతకు వచ్చి మంచి ఆకుపచ్చ ఆకారం కలిగి, మార్కెట్లో మంచి డిమాండ్ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు మండల రైతులు పాల్గొన్నారు..



## మై హోం సిమెంట్స్ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరం



మఠంపల్లి:ప్రజాకలం ప్రతినిధి,ఫిబ్రవరి 9

సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం చౌటపల్లి గ్రామము లో మై హోం సిమెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ సూర్యాపేట జిల్లా పశు వైద్య, పశుసంవర్ధక శాఖసంయుక్తంగా ఏర్పాటు చేసిన ఉచిత పశువైద్య శిబిరాన్ని సంస్థ ప్రెసిడెంట్, యూనిట్ హెడ్ ఎన్.శ్రీనివాసరావు శుక్రవారం ప్రారంబించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మై హోం సిమెంట్స్ ఆధ్వర్యంలో సి.ఎస్.ఆర్ కార్యక్రమాల క్రింద ప్రతీ ఏటా పశువులకు రోగాలు రాకుండా ముందు జాగ్రత్త చర్యగా ఉచితంగా టీకాలను పంపిణీ చేస్తున్నదని తెలిపారు. అందుకే గ్రామాల్లో పశువైద్య శిబిరాలు నిర్వహించి టీకాలు వేస్తున్నట్లు పేర్కొన్నారు.వీటిని గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సంవత్సరము ఇప్పటి వరకు మేళ్ల చెరువు మండలం లో 3 మఠంపల్లి మండలం లో ఒక ఉచిత పశు వైద్య శిబిరాలు నిర్వహించడం జరిగింది అని అన్నారు.ఈ క్యాంపు నందు సూర్యాపేట జిల్లా పశు వైద్య అధికారి శ్రీనివాసరావు, ఎంపీపీ మూడవత్ పార్వతి కొండ నాయక్ పాల్గొని రైతులకు ఉచితంగా మందులు అందజేశారు. ఈ క్యాంపు నందు సుమారు 150 గేదెలు, బర్రెలు గేదెలకి చికిత్స చేసి, సుమారు 3000 మేకలు,గొర్రెలకు, 340 కోళ్లకు,పెంపుడు కుక్కలకు ఉచితంగా మందులు, వ్యాక్సిన్ అందజేసినట్లు చౌటపల్లి పశు వైద్య అధికారి సుష్మిత తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వెటర్నరీ అడిషనల్ డైరెక్టర్స్ రూప్ కుమార్, అనిల్ కుమార్ లో, చౌటపల్లి వెటర్నరీ డాక్టర్ సుష్మిత,ప్రభుత్వ వెటర్నరీ డాక్టర్స్ ఉషారాణి, శంకర్ సిబ్బంది, గ్రామ కార్యదర్శి కవిత, స్థానిక ప్రజా ప్రతినిధులు ఎంపీటీసీ సైదారాణి, వెంకటనారాయణ మై హోం సంస్థ జనరల్ మేనేజర్ డాక్టర్ కె నాగేశ్వరావు, జనరల్ మేనేజర్ మైన్స్ శ్రీనివాసరావు,అడ్వైజర్ జగన్నాధ రావు పాల్గొన్నారు.

## హైకోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ కు అభినందనలు

సూర్యాపేట:ప్రజాకలం జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 9

తెలంగాణ రాష్ట్ర హైకోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా నియమింపబడ్డ హుజుర్ నగర్ ప్రాంతానికి చెందిన పల్లె నాగేశ్వరరావును ఐ యన్ టి యు సి



రాష్ట్ర నాయకులు యరగాని నాగన్న గౌడ్ శుక్రవారం ఆయన ఛాంబర్ లో కలసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట ఆర్ డి చంద్రశేఖర్, బి. విజయ్ కుమార్ యాదవ్, ఎం డి షరీఫ్ భాయ్, అడ్వకెట్ రాజన్న ఉన్నారు.

## సేవాలాల్ జయంతి రోజు సెలవు ప్రకటించాలి

మఠంపల్లి:ప్రజాకలం ప్రతినిధి, ఫిబ్రవరి 9

సేవాలాల్ జయంతి రోజున రాష్ట్ర వ్యాప్తంగా సెలవు ప్రకటించాలని కాంగ్రెస్ పార్టీ షోషల్ మీడియా మఠంపల్లి ఇంచార్జి బి. ఈస్వర్ నాయక్ అన్నారు. దీనికి సంబంధించి మఠంపల్లి ఎం పి డి ఓ కార్యాలయంలో వినతి పత్రం



అందజేశారు. ఈకార్యక్రమంలో నాగునాయక్, పున్నా నాయక్,నాగార్జున నాయక్, సైదా నాయక్ పాల్గొన్నారు.

## బల్దియా ఇంన్చార్జి కమిషనర్ గా రాధిక గుప్తా

హనుమకొండ ఫిబ్రవరి 9 ప్రజా కలం ప్రతినిధి

బల్దియా ఇంన్చార్జి కమీషనర్(అదనపుబాధ్యతలు)గా హన్మకొండ జిల్లా(స్థానిక సంస్థలు) అదనపు కలెక్టర్ రాధికా గుప్తా శుక్రవారం బాధ్యతలు చేపట్టారు.ప్రస్తుత కమీషనర్ షేక్ రిజ్వాన్ భాషా వ్యక్తిగత కారణాలపై సెలవుపై వెళ్ళడం వలన హన్మకొండ అదనపు కలెక్టర్ కు అదనపు బాధ్యతలు కేటాయిస్తు ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భం గా బాధ్యతలు చేపట్టిన ఇంన్చార్జి కమీషనర్ ను అదనపు కమీషనర్ లు అనిసుర్ రషీద్,రవీందర్ యాదవ్,పి ఆర్ ఓ ఆయుబ్ అలీ,డిప్యూటీ కమిషనర్ లు రవీందర్, కృష్ణా రెడ్డి, హార్టికల్చర్ అధికారి రమేష్ తదితర అధికారులు కలిసి పూల మొక్కలు,పుష్ప గుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.



## పరిసరాల పరిశుభ్రత తోనే వ్యాధులు దూరం

### డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ నిరంజన్



సూర్యాపేట:ప్రజాకలం జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 9: పరిసరాల పరిశుభ్రత తోనే వ్యాధులకు దూరంగా ఉండవచ్చని డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ నిరంజన్ అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని మాధవరాయ నిగూడెం గ్రామంలో దోమల నిర్మూలన చర్యలను పరిశీలించారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతతో వ్యాధులకు దూరంగా ఉండవచ్చని ఇంటి చుట్టు పక్కల నీరు నిల్వ లేకుండా చూసుకోవడ0 ద్వారా ప్రజలు మెరుగైన ఆరోగ్యాన్ని పొందవచ్చన్నారు.ఇంటి చుట్టుపక్కల నీటి నిల్వలు ఉన్న ఎడల దోమల వ్యాప్తి జరిగి మలేరియా, డెంగ్యూ , బోదకాలు,చికున్ గున్యా మెదడు వాపు వంటి వ్యాధులువ్యాపిస్తాయనీ ఇంటి చుట్టు పక్కల పగిలిన కుండలు, టైర్లు ,జాడీలు డిస్పోజల్ గ్లాస్ లేకుండా చూడాలని వారానికి ఒకరోజు డ్రై డే పాటించి నీటి తొట్లు, డ్రమ్ములు , ఓవర్హెడ్ ట్యాంకులను కడిగి ఆరబెట్టాలనీ సూచించారు.

మండల వ్యాప్తంగా ఐదు టీములతో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ డ్రై డే, లార్వా నిర్మూలన చర్యలను చేపట్టనున్నట్లు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పద్మ, బస్తీ దవాఖాన వైద్యులు డాక్టర్ వాణి,ఆరోగ్య కార్యకర్తలు ఇందిరాల రామకృష్ణ , మాధవి, లికిత్, 28 వార్డు కౌన్సిలర్ గంగరాజు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




### గురుకుల పాఠశాలలు, కళాశాలలు, సంక్షేమ వసతి గృహాల విద్యార్థిని,విద్యార్థుల సంక్షేమంపై ప్రిన్సిపాల్స్,

## సంక్షేమ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలి

### -హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

హనుమకొండ ఫిబ్రవరి 9 ప్రజా కలం ప్రతినిధి

హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లాలోని ఎస్సీ, ట్రైబల్, బీసీ, మైనారిటీ సంక్షేమ వసతి గృహాలు,గురుకుల పాఠశాలలు,కళాశాలలు, కస్తూర్బా బాలికల పాఠశాలల నిర్వహణపై సమీక్షా సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఆయా పాఠశాలల ప్రిన్సిపాల్స్, వసతి గృహాల సంక్షేమ అధికారులు, కస్తూర్బా పాఠశాలల ప్రత్యేక అధికారులతో ఈ సమీక్ష సమావేశాన్ని నిర్వహించి వివిధ అంశాలపై చర్చించారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ జిల్లాలోని గురుకుల పాఠశాలలు, కళాశాలలు, సంక్షేమ శాఖల వసతి గృహాలలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. గురుకుల పాఠశాలలు, కళాశాలలు, వసతి గృహాల సిబ్బందికి అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. వసతి గృహాల సంక్షేమ అధికారులు, గురుకుల విద్యాలయాలలో పనిచేసే సిబ్బంది అంకిత భావంతో పనిచేయాలన్నారు. బాలికల పాఠశాలలు, వసతి గృహాలలో విద్యార్థుల రక్షణ,భద్రత దృష్ట్యా సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. అన్ని గురుకుల పాఠశాలల్లో, కళాశాలల్లో, వసతి గృహాలలో ప్రతినెల క్రమం తప్పకుండా వైద్య శిబిరాలు నిర్వహించాలని తెలిపారు. ప్రతి విద్యార్థికి హెల్త్ కార్డు ఉండే విధంగా చూసుకోవాలన్నారు. పాఠశాలలు, కళాశాలలు, వసతి గృహాలలో వేసవికాలం దృష్ట్యా నీటి సమస్యలు లేకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. అన్ని సంక్షేమ వసతి గృహాలు, గురుకుల పాఠశాలలు, కళాశాలల్లో ఈ విద్యా సంవత్సరంలో 100% ఉత్తీర్ణత శాతాన్ని సాధించేలా కృషి చేయాలని తెలిపారు. షీ టీమ్స్ ద్వారా బాలికలు హాస్టల్స్ లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ పేర్కొన్నారు. అదనపు కలెక్టర్ రాధిక గుప్తా మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, అదేవిధంగా వార్షిక ఫలితాల్లో 100% ఉత్తీర్ణత సాధించేందుకు ప్రిన్సిపాల్స్, సంక్షేమ అధికారులు కృషి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో ట్రైనీ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, బీసీ వెల్ఫేర్ డిడి రామ్ రెడ్డి, ఎస్సీ వెల్ఫేర్ డిడి నిర్మల, ట్రైబల్ వెల్ఫేర్ డిడి ప్రేమకళ , మైనారిటీ వెల్ఫేర్ డిడి మేన శ్రీను, డీఈవో అబ్దుల్ హై, అడిషనల్ డీఎంహెచ్వో డాక్టర్ మదన్ మోహన్ రావు, టీఎస్ఆర్డబ్ల్యూఎస్ ఆర్సీవో విద్యారాణి, ఎంజెపి బీసీ రెసిడెన్షియల్ స్కూల్స్ డిసిఒ సరిత, ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఆర్సిఓ వెంకన్న, మైనార్టీ స్కూల్స్ ఉమ్మడి జిల్లా ఆర్ఎల్సిఓ శ్రీనివాస్, కేజీబీవీ కోఆర్డినేటర్ సునీత, షీ టీం ఎస్సై విద్యాసాగర్, అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ కె.శంకరయ్య, ఆయా పాఠశాలల ప్రిన్సిపాల్స్, వసతి గృహాల సంక్షేమాధికారులు, కేజీబీవీ ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

### వెలుగు కిరణం సిసి సత్యం - ఎపిఎం స్వామి.

## సిసి సత్య నారాయణ కు సన్మానం



ప్రజాకలం ప్రతినిధి ఎటపాక పిబ్రవరి 9:

సిసి సత్య నారాయణ సేవలు అమోఘం అని, వెలుగు కిరణం అని వెలుగు ఏపి ఎం స్వామి పేర్కొన్నారు. శుక్రవారం ఎటపాక వైటీసి లో లో సిసి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎపిఎం మాట్లాడుతూ గత 3 సంత్స రాలుగా మండల సమాఖ్య లో బాధ్యతలు నిర్వహించి బదిలీ పై వెళ్లడం బాధాకరం అన్నారు. క్లస్టర్ సిసి గా బాధ్యతలు చేపట్టి తన క్లస్టర్ సభ్యులకు కాకుండా మండలం లోని అన్ని క్లస్టర్ లకు తమ సేవాలని అందించారన్నారు. మండల సమాఖ్యలో ఎపిఎం కీ అండగా ఉంటూ సూచనలు సలహాలు ఇచ్చారన్నారు. మండల సమాఖ్య సిబ్బందితో పలు సహకారాలు అందించి అభివృద్ధి పదంలో ముందుకు సాగేందుకు ఎపిఎం కీ అండగా ఉంటూ ముందుకు సాగారన్నారు. అంతేకాకుండా కార్యాలయ సిబ్బంది, వివోఏ లతో సన్నిహితంగా ఉంటూ, వారికి గ్రామ సమాఖ్య లో ఏ అవసరం వచ్చిన తక్షణమే స్పందించి వారికి ఆన్లైన్ సమస్య లేదా రికవరీ సమస్యలకు పరిష్కార మార్గం చూపారన్నారు. తోటి క్లస్టర్ సభ్యులకు ప్రతి విషయంలోను ధైర్యాన్ని నింపుతూ ఉండేవారని గుర్తు చేశారు.అనంతరం వివో ఏ లు షాలువ కప్పి సన్మానించారు. కార్యక్రమంలో ఎంఎంఎస్ లీడర్ శ్రీలత, సిసిలు క్రిష్ణవేణి, నాగేశ్వరావు, లక్ష్మి నారాయణ, సివో సాయి, ఎంఎస్ఏ సౌజన్య, వి వో ఏ లు శ్రీను, కుమారి, సుందరి,రాము, సత్య వతి, రమణ, బేబి,నాగమణి, లక్ష్మి, నాగేశ్వరి, పాల్గొన్నారు.

## అశ్రునాయనలతో కామ్రేడ్ పున్నం రాజు వర్ధంతి

మఠంపల్లి:ప్రజాకలం ప్రతినిధి, ఫిబ్రవరి 9 :పేదల పక్షపాతిగా నిరంతరం వారికోసం శ్రమించిన అలుపెరగని పోరాటాయోధుడు కామ్రేడ్ కొలహాలం పున్నం రాజు సేవలు మరువలేనిది అని బి ఆర్ యస్ మండల మాజీ అధ్యక్షులు కొలహాలం కృష్ణంరాజు అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం యాతవాకిళ్ల గ్రామంలో కామ్రేడ్ కొలహాలం పున్నం రాజు వేడుకలు పార్టీ కార్యకర్తలు, బంధువుల అశ్రునివాళిల మధ్య నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ మాజీ సర్పంచ్ కొలహాలం లక్ష్మి నరసింహారాజు మాట్లాడుతూ పేదల అభ్యున్నతి కోసం నిరంతరం శ్రమించిన మహోన్నత వ్యక్తి పున్నం రాజు గారని అన్నారు. పున్నం రాజ్ కుటుంబానికి అణగారిన వర్గాలు ఎప్పటికి అండగా ఉంటా యని వారి అభ్యున్నతి కోసం మా ప్రాణాలు ఫణంగా పెడతామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొలహాలం, కొలహాలం కృష్ణంరాజు, అభిమానులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మంత్రుల పర్యటనలో జేబు దొంగల చేతివాటం

### లబో దిబో మంటున్న నేతలు, కార్యకర్తలు

సూర్యాపేట:ప్రజా కలం ప్రతినిధి,ఫిబ్రవరి 09

సూర్యాపేట జిల్లా హుజుర్ నగర్ లో బుధవారం హుజుర్ నగర్ నియోజకవర్గం లో తెలంగాణ రాష్ట్ర ముగ్గురు మంత్రులు వంద పడకల ఆసుపత్రి సమీక్ష సమావేశానికి హాజరైన నేపథ్యంలో హెలిఫ్యాడ్ దిగిన సందర్భంలో చూసేందుకు వచ్చిన నాయకులు, కార్యకర్తల పై దొంగల చేతివాటం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.మంత్రుల పర్యటనలో తమ పార్టీ నేతలను ప్రసన్నం చేసుకునేందుకు వచ్చిన నియోజకవర్గానికి చెందిన ముఖ్యనాయకులు ,కార్యకర్తలు హెలిపాడ్ దిగిన చోట ఎదురుచూస్తున్న సమయంలో హెలిప్యాడ్ కిందకు దిగి గాలి బాగా వేస్తున్న సమయంలో జేబు దొంగలు నియోజకవర్గ ముఖ్య నేతల జేబులను ఖాళీ చేశారు.నేరేడుచర్ల మండలానికి చెందిన ముగ్గురు ముఖ్య నేతలతో పాటు, హుజూర్ నగర్,గోపాలపురం, తదితర గ్రామాల ముఖ్య నేతల జేబులో ఒక్కొక్కరి నుండి 30,40 వేల చొప్పున సుమారు మూడు నుంచి నాలుగు లక్షలు దొంగలించినట్లు వారి సన్నిహితులు మధ్య వాపోతున్నారు.ఇలాంటి జన సందోహం ఉన్న ప్రాంతాల్లో దొంగల చేతిపటం షరా మామూలు అయినప్పటికీ తక్కువ మంది ఉన్నచోట కూడా ఇలా జరగడంతో ఇటు చెప్పుకోలేక , బాధపడే పరిస్థితి ఏర్పడింది. సీక్రెట్ జేబులో పెట్టిన సునాయాసంగా దొంగలించడం దొంగలకు పరిపాటిగా మారింది.

## గ్యాస్ సబ్సిడీ నమోదు ప్రకీయ వేగం పెంచాలి.

### -రెండు రోజుల్లో పూర్తి చేయాలి.

### -గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలి.

### -జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్.

సూర్యాపేట:ప్రజాకలం జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 9

మహాలక్ష్మి పథకం లో భాగంగా సబ్సిడీ గ్యాస్ నమోదు వివరాలను రెండు రోజుల్లో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం గరిడేపల్లి మండల కేంద్రం, నేరేడు చర్ల మండలం చిల్లే పల్లి గ్రామంలో చేపట్టిన గ్యాస్ సబ్సిడీ నమోదు వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అన్ని మండల పరిధిలో గల జి.పి లలో గ్యాస్ సబ్సిడీ నమోదు వివరాలు సరైన రీతిలో



నమోదు కాకపోవడం తో మండల ప్రత్యేక అధికారులు పర్యవేక్షణలో ప్రతి జి.పి లో కూడా తహశీల్దార్లు, ఎంపీడీఓ లు, జి.పి.ల ప్రత్యేక అధికారుల సమక్షంలో దరఖాస్తులో గల తప్పులను సరి చేసేందుకు చేపట్టిన ప్రత్యేక యాప్ నమోదు కార్యక్రమాన్ని కలెక్టర్ పరిశీలించారు. జిల్లా అంతటా అన్ని జి.పి.లు, మున్సిపాలిటీలలో నమోదు కార్యక్రమం రెండు రోజుల్లో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. గరిడేపల్లి కేంద్రం, నేరేడు చర్ల చిల్లే పల్లి గ్రామంలో కలెక్టర్ స్వయంగా పెండెం సైదమ్మ, దుపాటి శ్రీనివాస్ ల సబ్సిడీ నమోదు వివరాలను యాప్ లో పొందు పరిచారు. తప్పుగా నమోదు అయిన వివరాల ప్రక్రియను రెండు రోజుల్లో పూర్తి చేయాలని తదుపరి మండలాల వారీగా సబ్సిడీ నమోదు వివరాలను అడిగి తెలుసుకున్నారు. జి.పి.లన్ని పరిశుభ్రంగా ఉంచాలని ప్రత్యేక పారిశ్యుద్య కార్యక్రమంలో అందరు పాల్గొనాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో గరిడేపల్లి తహశీల్దార్లు కవిత , ఎంపీడీఓ వనజ, నేరేడు చర్ల తహశీల్దార్ సైదులు, ఎంపీడివో శంకరయ్య జి.పి ప్రత్యేక అధికారి రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## మహాలక్ష్మి పథకం సబ్సిడీ గ్యాస్ సిలిండర్ల దరఖాస్తులు మరియు నర్సరీని పరిశీలించిన కలెక్టర్

హనుమకొండ ఫిబ్రవరి 9 ప్రజా కలం ప్రతినిధి

సబ్సిడీ గ్యాస్ సిలిండర్ కోసం దరఖాస్తు చేసుకున్న వారి వివరాలతో పాటు సంబంధిత గ్యాస్ కంపెనీ పేరు, వినియోగదారు సంఖ్య, తదితర సమగ్ర వివరాలు ఉండాలని కలెక్టర్ గ్రామస్థాయి రిసోర్స్ పర్సన్ ల సర్వే బృందానికి సూచించారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 7 నుండి 14వ తేదీ వరకు ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం నిర్వహిస్తుండగా జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పరిశీలించారు. పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. గ్రామాల్లో పరిశుభ్ర వాతావరణం ఉండే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. పారిశుద్ధ్యం, పరిశుభ్రతపై ఆశాలు ప్రజలకు తెలియజేయాలన్నారు. ప్రత్యేక సానిటేషన్ కార్యక్రమాన్ని కలెక్టర్ పరిశీలించారు.

అనంతరం కామారం గ్రామంలోని నర్సరీని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ స్థానిక అధికారులతో కలిసి పరిశీలించారు.హరిత హారానికి ఏ మొక్కలను పెంచుతున్నారనే వివరాలను కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. మొక్కల పెంపకం, నిర్వహణ బాగుండే విధంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. మొక్కల పెంపకం, నిర్వహణ బాగుండడంతో కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్, మండల ప్రత్యేకాధికారి రాజేందర్, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, నాయబ్ తహసిల్దార్ సంగీత, పంచాయతీ కార్యదర్శులు యాదగిరి, మోహన్ రావు, సర్వే సభ్యులు సాజిదా, విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

